T-21

# Entrance Examinations - 2019

## M.A. Telugu

Time : 2 hours

Max. Marks : 100

| Hall Ticket No. |
|---|
| |

## INSTRUCTIONS

1. Write your Hall Ticket No. in the OMR Answer Sheet given to you. Also, write your Hall Ticket No. in the space provided above.
2. The question paper consists of 100 objective questions in **Two Parts : Part – A and Part – B** for 100 marks. Each question carries **one mark.**
3. There is **Negative** marking for **ALL** questions. Each wrong answer carries **0.33 mark.** No mark will be deducted for an unanswered question. Marks obtained in **Part A** will be used to resolve tie cases.
4. Answers are to be marked on the OMR Answer Sheet following the instructions provided thereon.
5. Please handover the OMR Answer Sheet at the end of the examination to the Invigilator. You may take the Question Paper after the examinations is over.
6. No additional sheet will be provided. Rough work can be done in the Question paper itself.

M.A. TELUGU, 2019 T21

Objective Type Questions Marks: 100

క్రింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి నాలుగేసి ప్రత్యామ్నాయ సమాధానాలు ఉన్నాయి. వాటిలో ఒక్కటి సరియైన సమాధానం. దానిని O.M.R. లో గుర్తించండి.

---

## PART – A

1. ఆంధ్ర, సంస్కృత, కన్నడ భాషలలో రచనలు చేసిన మొదటి కవి –

A. శ్రీనాథుడు B. నన్నెచోడుడు C. పాల్కురికి సోమనాథుడు D. తిక్కన

2. తిక్కన నిర్వచనోత్తర రామాయణాన్ని ఎవరికి అంకితమిచ్చాడు –

A. హరిహరనాథునికి B. మనుమసిద్ధికి C. ఖడ్గ తిక్కనకు D. మంత్రి భాస్కరునికి

3. 'జానపద కళాసంపద' అనే సిద్ధాంత గ్రంథ కర్త –

A. తూమాటి దొణప్ప B. బిరుదురాజు రామరాజు

C. అచ్యుత రామారావు D. నాయని కృష్ణకుమారి

4. ఒక అర్థాన్ని తెలియజేయడానికి అనేకపదాలుంటే ఆ పదాలను ఇలా అంటారు –

A. నానార్థకాలు B. సారూప్యపదాలు

C. పర్యాయపదాలు D. వ్యతిరేకార్థకాలు

5. 'పతంజలి' – విడదీస్తే

A. పతన్ + జలి B. పతత్ + అంజలి C. పత్ + అంజలి D. పత + అంజలి

6. పాల్కురికి సోమనాథుని రచనల్లో ఈ తెగ ప్రస్తావన ఎక్కువగా ఉంది –

A. భిల్లు B. సవర C. సుగాలి D. చెంచు

7. తెనుఁగు, తెనుగు – అన్న మాటలను భాషాపరంగా వాడిన కవి –

A. శ్రీనాథుడు B. పోతన C. నన్నయ D. తిక్కన

8. 'ఫోక్ లోర్' అనే పదాన్ని మొదటిగా రూపొందించిన వ్యక్తి –

A. W.J. థామస్ B. అలన్ డండస్ C. సి.పి. బ్రౌన్ D. J.J. థాంప్సన్

9. ప్రబంధ కవులలో 'కుమారభారతి' బిరుదుగల కవి –

A. పెద్దన B. మాదయ్యగారి మల్లన C. ధూర్జటి D. తెనాలి రామకృష్ణుడు

10. 'తెలుగు జానపద కథలు' ఈ అంశంపై పరిశోధన చేసినవారు –

A. కె. సుమతి B. పి. వసుంధర C. పి. సరస్వతి D. రావి ప్రేమలత

11. అవధానంలో పృచ్ఛకుడు అంటే –

A. చెప్పేవాడు B. వినేవాడు C. ప్రశ్నించేవాడు D. చూచేవాడు

12. దంపుడు పాటలు, విసురాతి పాటలు ఏ ఛందంలో నడుస్తాయి –

A. ద్విపద B. తరువోజ C. మాత్రా D. మధ్యాక్కర

13. సర్వాయి పాపడి కథను సేకరించిన ఆంగ్లేయుడు –

A. జె. ఎ. బోయల్ B. స్టిత్ థాంసన్ C. ఫ్రాన్సిస్ D. జె. జె. థాంసన్

14. "కావ్యం యశసేర్థకృతే వ్యవహారవిదే శివేతరక్షతయే" అని చెప్పిన వారు–

A. భామహుడు B. రుద్రటుడు C. దండి D. మమ్మటుడు

15. ఇవటూరి సోమనారాధ్యుని దీవెనలతో పోతన రచించిన గ్రంథం –

A. వీరభద్ర విజయం B. నారాయణ శతకం C. భోగినీ దండకం D. భాగవతం

16. సిగ్గిడి ఇందలి '–ఇడి'— అర్థకం

A. మతుబర్థకం B. మానార్థకం C. తదభావద్యోతకం D. భావార్థకం

17. బుర్రకథ పితామహునిగా పిలువబడే వ్యక్తి –

A. రాంబాబు B. ఆదుర్తి ఆంజనేయులు C. చుక్క సత్తయ్య D. నాజర్

18. 'మద్య నిషేధం పెట్టినా ఫలితం లేదు' అనే వాక్యం –

A. శత్రర్థక వాక్యం B. సంయుక్త వాక్యం C. అప్యర్థక వాక్యం D. క్త్వార్థక వాక్యం

19. సూది, దారం, బావి లాంటి మాటలను సూధి ,ధారం ,భావి ... గా పలకటం–

A. ప్రమాణీకరణం B. కృతక ప్రమాణీకరణం C. మాండలికీకరణం D. ఏదీ కాదు

20. రాయలసీమ ప్రాంతంలో' కిల్లెగిత్తిరిగాడు ' అని పేరున్న పాత్ర –

A. జుట్టుపోలిగాడు B. కేతిగాడు C. కొంటె కోణంగి D. బాణాసుర

21. రూపక భేదాలను తెలిపిన మొదటి గ్రంథం –

A. దశరూపకం B. కావ్యాలంకారం C. వ్యక్తి వివేకం D. కావ్య ప్రకాశం

22. 'ఆంధ్ర చారిత్రక నాటక పితామహ' అని వీరిని అంటారు –

A. ధర్మవరం కృష్ణమాచార్యులు
B. వేదము వేంకటరాయ శాస్త్రి
C. కోలాచలం శ్రీనివాసరావు
D. పానుగంటి లక్ష్మీనరసింహం

23. విశ్వనాథ వీరి కవిత్వాన్ని ఇక్షురసంతో పోల్చాడు –

A. అల్లసాని పెద్దన
B. నంది తిమ్మన
C. శ్రీకృష్ణదేవరాయలు
D. శ్రీనాథుడు

24. నన్నయ, ఎర్రనల రచనలుగల మహాభారతంలోని పర్వము –

A. ఆది
B. సభా
C. అరణ్య
D. విరాట

25. వరూధినీ ప్రవరుల కథాఘట్టముగల పురాణం –

A. శివపురాణము
B. మార్కండేయ పురాణము
C. వాయు పురాణము
D. పద్మ పురాణము

## PART – B

26. శతకవాఙ్మయ బ్రహ్మగా కీర్తి పొందినవారు –

A. పాల్కురికి సోమనాథుడు
B. కంచర్ల గోపన్న
C. మారద వెంకయ్య
D. కాసుల పురుషోత్తమకవి

27. దాశరథి తన గాలిబ్ గీతాలను ఎవరికి అంకితమిచ్చారు –

A. సురవరం ప్రతాపరెడ్డి
B. అక్కినేని నాగేశ్వరరావు
C. మాడపాటి హనుమంతరావు
D. నందమూరి తారక రామారావు

28. ప్రపంచంలో అత్యంత ప్రాచీన నాటక సాహిత్యంగల భాష –

A. లాటిన్
B. గ్రీకు
C. సంస్కృతం
D. జర్మనీ

29. 'సంధి, విగ్రహం' రచయిత–

A. కందుకూరి B. గురజాడ C. కోరాడ D. రాయప్రోలు

30. జయంతి రామయ్య పంతులు –

A. వ్యావహారిక భాషావాది B. గ్రాంథిక భాషావాది

C. ప్రామాణిక భాషావాది D. వాడుకభాషావాది

31. 'భాషాశాస్త్ర పరిచయము' గ్రంథ రచయిత–

A. బొడ్డుపల్లి పురుషోత్తం B. పి.ఎస్. సుబ్రహ్మణ్యం C. స్ఫూర్తి శ్రీ D. ఎం.కందప్ప చెట్టి

32. అనుమానం అనే పదంలోని అను–

A. దేశిపదం B. సంస్కృతభవం C. సంస్కృత ధాతువు D. ఉపసర్గ

33. వ్యుత్పత్త్యర్థమే ప్రధానంగా కల శబ్దము –

A. యౌగికము B. యోగరూఢము C. రూఢము D. యౌగిక రూఢము

34. 'విమర్శక పారిజాతం' రాసినవారు –

A. పురాణం సూరిశాస్త్రి B. నందితిమ్మన

C. పుదుప్పాకం సుబ్రహ్మణ్య అయ్యర్ D. వెన్నేటి రామచంద్రరావు

35. నాటకంలో బిందువు, యత్నము కలిగిన సంధి పేరు –

A. ముఖసంధి B. గర్భసంధి C. ప్రతి ముఖసంధి D. నిర్వహణ సంధి

36. 'బాకీ' ఏ భాషాపదం

A. ఫ్రెంచి  B. అరబ్బీ  C. తుర్కీ  D. పారశీక

37. 'తపాలా బంట్రోతు' కవితా ఖండిక రాసిన కవి –

A. శ్రీ శ్రీ  B. తిలక్  C. దాశరథి  D. ఆరుద్ర

38. 'కమలాక్షు నర్చించు కరములు కరములు' అన్న పద్య పాదంలోని అలంకారం

A. లాటాను ప్రాస  B. వృత్త్యనుప్రాస  C. అంత్యానుప్రాస  D. యమకం

39. 'వాఙ్మయి' పత్రిక ఎక్కడనుండి వెలువడింది –

A. విజయవాడ  B. మద్రాసు  C. హైదరాబాదు  D. రాజమండ్రి

40. 'నిగమశర్మ' పాత్రగల ప్రబంధం –

A. పారిజాతాపహరణము  B. మనుచరిత్ర

C. పాండురంగ మాహాత్మ్యం  D. శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యము

41. 'తిక్కన కావ్యశిల్పం' గ్రంథ కర్త –

A. విశ్వనాథ సత్యనారాయణ  B. కోరాడ రామకృష్ణయ్య

C. పింగళి లక్ష్మీకాంతం  D. కేతవరపు రామకోటి శాస్త్రి

42. 'శశిదూతం' గ్రంథకర్త –

A. పింగళికాటూరి కవులు B. వేదులసత్యనారాయణ

C. విశ్వనాథసత్యనారాయణ D. రాయప్రోలు సుబ్బారావు

43. "ఆంధ్రావళి మోదముంబొరయ" రచన చేస్తానని చెప్పిన కవి –

A. పాల్కురికి సోమనాథుడు B. తిక్కన C. పోతన D. ఎఱ్ఱన

44. మూల ద్రావిడ భాషా లింగవిధానాన్ని నిలబెట్టు కొన్నభాష –

A. తమిళం B. మలయాళం C. కన్నడం D. తెలుగు

45. 'గోగాకు' ఈ మాండలికం –

A. పూర్వమండలం B. ఉత్తరమండలం C. దక్షిణమండలం D. మధ్యమండలం

46. 'కాళియ మర్దనము' రచించిన దక్షిణాంధ్ర యుగపు కవి –

A. విజయరాఘవుడు B. రఘునాథ నాయకుడు C. చేమకూర వెంకటకవి D. మన్నారుదేవుడు

47. 'పల్లె పదాలలో ప్రజాజీవనం' గ్రంథకర్త–

A. వడ్లా సుబ్రహ్మణ్యం B. తంగిరాల వెంకటసుబ్బారావు

C. గోపు లింగారెడ్డి D. వెల్దండ రఘుమారెడ్డి

48. 'జానపద వాఙ్మయము' గ్రంథకర్త –

A. ఎస్. వి. జోగారావు B. చింతా దీక్షితులు C. తూమాటి దొణప్ప D. బిట్టు వెంకటేశ్వర్లు

49. 'ప్రబుద్ధాంధ్ర' పత్రిక సంపాదకులు –

A. కాశీనాథుని నాగేశ్వరరావు
B. ముట్నూరి కృష్ణారావు
C. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి
D. శ్రీపాద కృష్ణమూర్తి

50. "ఇల్లు ఇప్పుడు ఇల్లులా లేనే లేదు" అని అన్నవారు –

A. సి. నా. రె.
B. పెన్నా శివరామకృష్ణ
C. రెంటాల వేంకటేశ్వరరావు
D. దాశరథి

51. ఇండో యూరోపియన్ భాషల ప్రభావంతో తెలుగులోకి వచ్చిన వాక్యనిర్మాణం –

A. కర్తరి ప్రయోగం
B. కర్మణి ప్రయోగం
C. క్రియారహిత వాక్యం
D. అసమాపక క్రియా ప్రయోగం

52. "శ్రీలుపొంగిన జీవగడ్డయి పాలు పారిన భాగ్యసీమయి" –

A. బసవరాజు అప్పారావు
B. రాయప్రోలు సుబ్బారావు
C. వేంకటపార్వతీశ కవులు
D. గురజాడ రాఘవశర్మ

53. సంస్కృతంలో 'వాసవదత్త' గద్యకావ్యం రచించినవారు –

A. భాసుడు
B. బాణుడు
C. సుబంధు
D. దండి

54. సంస్కృతంలో రామాయణ చంపూకావ్యమును రచించినవారు –

A. వాల్మీకి
B. భోజుడు
C. శ్రీహర్షుడు
D. నీలకంఠ దీక్షితుడు

55. "తల్లి సంస్కృతంబె యెల్లభాషలకును" అని పేర్కొన్న వారు –

A. మూలఘటిక కేతన B. వినుకొండ వల్లభ రాయలు

C. విన్నకోట పెద్దన D. రామరాజ భూషణుడు

56. 'తెలుగు ఛందో వికాసము' గ్రంథకర్త–

A. కోవెల సుప్రసన్నాచార్య B. కోవెల సంపత్కుమారాచార్య

C. చేకూరి రామారావు D. రావూరి దొరస్వామి శర్మ

57. 'కాగడా' పత్రిక సంపాదకులు –

A. పింగళి దశరథరామ్ B. ముద్దు కృష్ణ C. కొంపెల్ల జనార్దనరావు D. తాపీ ధర్మారావు

58. మందెచ్చులవాళ్లు ఎవరికి కథలు చెప్పి సంభావన పుచ్చుకొంటారు –

A. గోండులకు B. గొల్లలకు C. మాలలకు D. లంబాడీలకు

59. నాయని కృష్ణకుమారి రచించిన గ్రంథము –

A. స్త్రీల పాటలు B. బతుకమ్మ పాటలు

C. తెలుగు జానపద గేయ గాథలు D. జానపద కవిత్వ శాఖలు

60. తమిళ ప్రాంతం నుండి తెలుగు ప్రాంతం వైపు వచ్చిన చారిత్రక గేయం–

A. దేశింగురాజు కథ B. బొబ్బిలి కథ C. అన్నపుదేవి రెడ్డి కథ D. కట్ట బొమ్మయ్య కథ

61. పండరంగని అద్దంకి శాసనం -

A. పద్యశాసనం B. గద్యశాసనం C. చంపూశాసనం D. ఏదీకాదు

62. 'వాడుకభాషలో అపప్రయోగాలు' గ్రంథకర్త -

A. రవ్వా శ్రీహరి B. చేకూరి రామారావు C. తూమాటి దొణప్ప D. బొడ్డుపల్లి పురుషోత్తం

63. 'ఆంధ్రభాషా చరిత్రము' ను రాసినవారు -

A. గిడుగు రామమూర్తి B. చిలుకూరి నారాయణ రావు

C. భద్రిరాజు కృష్ణమూర్తి D. గంటి జోగి సోమయాజి

64. "ఏకో రసః కరుణ ఏవ" - అని చెప్పినవారు -

A. భోజుడు B. జగన్నాథుడు C. భవభూతి D. భరతుడు

65. 'ఆంధ్ర భాషా భూషణము' గ్రంథ రచయిత -

A. అప్పకవి B. కేతన C. విన్నకోట పెద్దన D. మామిడి వెంకయ్య

66. 'క్రతువు' నవలా రచయిత -

A. గీతాంజలి B. ముదిగంటి సుజాతారెడ్డి C. కొప్పుల కొండ స్వామి D. కె. కె. మీనన్

67. అన్నము లేదు కొన్ని మధురాంబువులున్నవి త్రావుమన్న రావన్న .... అని భాగవతంలో ఎవరు పలికారు -

A. అంబరీషుడు B. బలిచక్రవర్తి C. ప్రహ్లాదుడు D. రంతి దేవుడు

68. హత్తు, హెచ్చు వంటి మాటలలోని హకారం ఈ భాషనుండి తెలుగులోకి వచ్చింది ... –

A. తమిళం B. కన్నడ C. గోండి D. బ్రాహుయీ

69. నన్నయ ఉభయ వాక్ప్రౌఢిని కొనియాడిన కవి –

A. శ్రీనాథుడు B. పోతన C. అల్లసాని పెద్దన D. తెనాలి రామకృష్ణుడు

70. వచ్చినవాఁడు ఫల్గుణుఁడు ...... అనే పద్యాన్ని రచించిన కవి –

A. నన్నయ B. తిక్కన C. ఎర్రన D. చేమకూర వేంకటకవి

71. 'శిశుపాల వధ' కలిగిన ఆంధ్రమహాభారత పర్వము ఏది –

A. విరాట పర్వము B. అరణ్య పర్వము C. సభా పర్వము D. ఆది పర్వము

72. తెలుగులో మొట్టమొదటి పాత్రోచిత భాషానాటకం –

A. నర్తనశాల B. శబరి C. పాదుకా పట్టాభిషేకం D. ప్రతాప రుద్రీయము

73. 'ఆంధ్రదీపిక' నిఘంటుకర్త –

A. జి.ఎన్. రెడ్డి B. బహుజనపల్లి సీతారామాచార్యులు

C. మామిడి వెంకయ్య D. చిన్నయ సూరి

74. విష్ణుచిత్తుని వృత్తాంతంగల ప్రబంధము పేరు –

A. పాండురంగ మాహాత్మ్యము B. వసుచరిత్ర C. మనుచరిత్ర D. ఆముక్త మాల్యద

75. 'కవిత్వ తత్త్వ విచారము' అను విమర్శన గ్రంథకర్త -

A. తాపీధర్మారావు
B. రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ
C. కట్టమంచి రామలింగారెడ్డి
D. వేటూరి ప్రభాకరశాస్త్రి

76. ధ్వని సిద్ధాంతాన్ని ఖండించిన వారు -

A. మహిమ భట్టు
B. మమ్మటుడు
C. దండి
D. క్షేమేంద్రుడు

77. 'ప్రకరణం' లోని ఇతివృత్తం -

A. కల్పితం
B. పౌరాణికం
C. చారిత్రకం
D. మిశ్రము

78. కరుణరస భాసురమైన యక్షగానము -

A. సౌభరి చరితము
B. వివేక విజయము
C. ముక్తికాంతా విలాసం
D. సుగ్రీవ విజయం

79. 'అనిరుద్ధ చరిత్రము' కావ్యకర్త -

A. కనుపర్తి అబ్బయామాత్యుడు
B. ఎడపాటి ఎర్రన
C. దిట్టకవి నారాయణ కవి
D. పరశురామపంతుల లింగమూర్తి కవి

80. 'పాలేరు' నాటక కర్త -

A. బోయి భీమన్న
B. గోపీ చంద్
C. కొర్లపాటి శ్రీరామమూర్తి
D. కుందుర్తి ఆంజనేయులు

81. "నల్లనివాడు పద్మనయనమ్ములవాడు......" ఈ పద్యం భాగవతంలో ఏ స్కంధములో ఉంది -

A. అష్టమ స్కంధము
B. నవమ స్కంధము
C. దశమ స్కంధము
D. ఏకాదశ స్కంధము

82. 'కవి జీవితాలు' గ్రంథ రచయిత –

A. వంగూరి సుబ్బారావు B. కందుకూరి వీరేశలింగం C. ఆరుద్ర D. గురజాడ శ్రీరామమూర్తి

83. విజయరాఘవునిచే కనకాభిషేకం చేయించుకున్న కవయిత్రి–

A. ముద్దుపళని B. కృష్ణాజీ C. రామభద్రాంబ D. రంగాజమ్మ

84. "కుక్కపిల్ల, సబ్బుబిళ్ళ, అగ్గిపుల్ల.....కవితామయమేనోయ్ అన్నీ" అని శ్రీ శ్రీ ఏ కవితా ఖండికలో అన్నారు–

A. రుక్కులు

B. దేశచరిత్రలు

C. బాటసారి

D. కవితా! ఓ కవితా!

85. 'మాచల్దేవి' నాటకం గురించి ఎక్కడ ప్రస్తావింపబడింది –

A. పండితారాధ్య చరిత్ర B. క్రీడాభిరామం C. కుమారసంభవం D. హరవిలాసం

86. 'తక్కెళ్ళ జగ్గని' పాత్ర గల నవల

A. అతడు–ఆమె B. నేను – చీకటి C. గణపతి D. మాలపల్లి

87. 'మెరుపుల మరకలు' నవలా రచయిత

A. బుచ్చిబాబు B. త్రిపురనేని గోపీచంద్ C. కొడవటిగంటికుటుంబరావు D. చలం

88. 'షడానన' ఏ సమాసము–

A. ద్విగువు B. ద్వంద్వము C. తత్పురుష D. బహువ్రీహి

89. నన్నయ గద్య రచనను పోలిన శాసనం–

A. సాతలూరు B. విప్పర్ల C. కొరవి D. కలమళ్ళ

90. భాను+ఉదయము–

A. సవర్ణదీర్ఘ సంధి B. వృద్ధి సంధి C. ఉకార సంధి D. గుణసంధి

91. 'నలువ' అంటే –

A. కలువ B. బ్రహ్మ C. ఇంద్రుడు D. వలువ

92. 'గొంతెమ్మ కోరికలు' అన్న జాతీయానికి ఆధారమైన పాత్ర

A. దమయంతి B. దేవయాని C. కుంతి D. మాద్రి

93. ఉత్పలమాల లోని మొదటి గురువును రెండు లఘువులగా మారిస్తే ఏర్పడే వృత్తం పేరు –

A. శార్దూలం B. మత్తేభం C. మత్తకోకిల D. చంపకమాల

94. ఈ వృత్తములో 13 వ అక్షరము యతి స్థానము–

A. ఉత్పలమాల B. శార్దూలము C. మత్తేభము D. మత్తకోకిల

95. 'శాంతనవుడు' అంటే–

A. వ్యాసుడు B. ధర్మరాజు C. ధృతరాష్ట్రుడు D. భీష్ముడు

96. సుగాత్రీ శాలీనుల కథ గల ప్రబంధము –

A. మనుచరిత్ర B. వసుచరిత్ర C. కళాపూర్ణోదయము D. ఆముక్తమాల్యద

97. "కథన ఘటకము" దీన్ని ఆంగ్లంలో ఏమంటారు–

A. Ballad B . Motif C . Refrain D. Riddle

98. జానపద కళాకారులు కళలు ప్రదర్శించిన తర్వాత తీసికొనే ప్రతి ఫలాన్ని – అంటారు

A. త్యాగం B. సంభావన C. దానం D. ఖరీదు

99. వ్యాసుడు -

A. వసిష్ఠుని ముని మనుమడు B. శక్తికి మనుమడు C. పరాశరుని కొడుకు D. అన్నీ

100. వీరమరణం పొందిన వీరుల స్మృతిఫలకాలను ఏమంటారు–

A. వీరగల్లులు B. వీరఖడ్గాలు C. వీరమాహేశ్వరులు D. వీరసింహాలు

Final Key

# UNIVERSITY OF HYDERABAD

**Dept. of Telugu**

**Course : M. A . TELUGU – 2019** **Key of T21**

| Q.No. | Answer | Q.No. | Answer | Q.No. | Answer | Q.No. | Answer |
|---|---|---|---|---|---|---|---|
| 1. | C | 26. | A | 51. | B | 76. | A |
| 2. | B | 27. | B | 52. | B | 77. | A |
| 3. | A | 28. | B | 53. | C | 78. | D |
| 4. | C | 29. | A | 54. | B | 79. | A |
| 5. | B | 30. | B | 55. | A | 80. | A |
| 6. | D | 31. | A | 56. | B | 81. | C |
| 7. | C | 32. | D | 57. | D | 82. | D |
| 8. | A | 33. | A | 58. | B | 83. | D |
| 9. | D | 34. | A | 59. | C | 84. | A |
| 10. | A | 35. | C | 60. | A | 85. | B |
| 11. | C | 36. | B | 61. | C | 86. | D |
| 12. | A | 37. | B | 62. | A | 87. | B |
| 13. | A | 38. | A | 63. | B | 88. | D |
| 14. | D | 39. | D | 64. | C | 89. | C |
| 15. | A | 40. | C | 65. | B | 90. | A |
| 16. | C | 41. | D | 66. | D | 91. | B |
| 17. | D | 42. | C | 67. | D | 92. | C |
| 18. | C | 43. | B | 68. | B | 93. | D |
| 19. | B | 44. | D | 69. | A | 94. | B |
| 20. | C | 45. | C | 70. | B | 95. | D |
| 21. | A | 46. | A | 71. | C | 96. | C |
| 22. | C | 47. | D | 72. | D | 97. | B |
| 23. | A | 48. | B | 73. | C | 98. | A |
| 24. | C | 49. | C | 74. | D | 99. | D |
| 25. | B | 50. | C | 75. | C | 100. | A |

Part A – 1 to 25 , Part B – 26-100

[signature] 6/6/19